ప్రజాశక్తి

శుక్రవారం 21 మార్చి 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

వ్యర్థ ప్రవాహం-నీరు కలుషితం

- బకింగ్ హామ్ కెనాల్‌లో పేరుకుపోయిన తూటుకాడ
- చివరి భూములకు అరకొర నీరు
- కాల్వలోనే ప్లాస్టిక్ వ్యర్థాలు, డ్రైయినేజీ, మద్యం సీసాలు
- ఈ వేసవిలోనే మరమ్మతులకు వీలు



ప్రజాశక్తి- తాడేపల్లి

5.60 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తున్న కృష్ణా నది పశ్చిమ డెల్టా కాల్వలో (బకింగ్ హామ్ కెనాల్) పెద్ద ఎత్తున తూటికాడ పేరుకుని నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి చివరి భూములకు నీరందడం లేదు. వీటికి తోడు కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు పాస్టర్ ప్యాలెస్ వ్యర్థాలు కూడా తోడవడంతో నీరు నల్లగా మారింది. తాడేపల్లి పట్టణంలోని అనేక ప్రాంతాల్లో వాడిన డ్రెయినేజీ నీరంతా బకింగ్‌హామ్ కాల్వలో కలుస్తోంది. వీటితోపాటు పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు కాల్వలోకి కొట్టుకొచ్చి నీరు భారీగా కలుషితమవుతూ దుర్వాసన వస్తోంది.

ప్రకాశం బ్యారేజ్ పశ్చిమ నుండి ప్రారంభమై ఈ కాలువ రైతుల పాలిటి వరప్రసాయిదీనిగా చెప్పుకోవచ్చు. ఇంతటి విశిష్టత గల కాలువలు పట్లఇరిగేషన్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. మాజీ సీఎం జగన్ ఇంటి సమీపంలో తాడేపల్లి బకింగ్ హామ్ కాలవను స్థానికులు వివిధ రకాల అవసరాల కోసం వినియోగిస్తుంటారు. సమీపంలోనే కర్మకాండల భవనం, శివాలయం ఉన్నాయి. మాలధారణ చేసిన వారితో పాటు కర్మకాండలు పూర్తయిన తర్వాత ఇక్కడే స్నానాలు పూర్తి చేస్తారు. రజక వృత్తిదారులకు బట్టలుతికేందుకు ఇక్కడే రేవు కూడా ఉంది. దసరా, వినాయక చవితి పండుగలు సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన విగ్రహాలు బ్రిడ్జిపై నుండి నదిలో పడేస్తారు. అలా పడేసిన విగ్రహాలకున్న ఇనుము తుప్పు పట్టి, కాల్వలో స్నాన ఆచరించడానికి వచ్చిన వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మందు బాబులకు కూడా ఈ కాలువ అడ్డగా మారింది. ఖాళీ సీసాలు ఇక్కడే వేస్తుండడంతోపాటు కొన్నింటిని పగలగొడుతున్నారు. ప్రస్తుతం వేసవి సీజన్ కావటంతో కాల్వలు మరమ్మతులు పూర్తి చేయడానికి వీలుంటుందని, ఇరిగేషన్ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు. మరోపక్క స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుండటంతో ఎంటిఎంసి అధికారులను తమ పరిధిలోని బకింగ్‌హామ్ కాల్వలో మున్సిపల్ డ్రెయినేజీ ద్వారా వెళ్లిన ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఐసిడిఎస్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు



అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం

- తనిఖీల పేరుతో ఉన్నతాధికారుల వేధింపులకు తీవ్ర మనస్థాపం
- కారకులపై చర్యల కోసం అంగన్వాడీలు, ప్రజా సంఘాల ఆందోళన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఐసిడిఎస్ ఉన్నతాధికారులు వేధింపులు తాళలేక అంగన్వాడి టీచర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సత్తెనపల్లి పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తోటి అంగన్వాడి టీచర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న ఐసిడిఎస్ పల్నాడు జిల్లా పీడీ ఉమాదేవి, మరో ఉన్నతాధికారి అరుణ వచ్చి పట్టణంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. 27వ వార్డు అంగన్వాడి కేంద్రంలో టీచర్ జి.జ్యోతి అన్ని విధులనూ సరిగానే నిర్వహిస్తున్నా రిమార్కులు పెట్టడంతో మనస్థాపానికి గురై గురువారం ఉదయం ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఆమెను సత్తెనపల్లి ప్రభుత్వ



చికిత్స పొందుతున్న అంగన్వాడీ టీచర్ జ్యోతిని పరామర్శిస్తున్న తోటి అంగన్వాడీలు, సిఐటియు నాయకులు

▶ 2లో

మాట్లాడుతున్న విజయ్‌కుమార్



విలువలు, హామీలకు కూటమి తూట్లు

- వరికపూడిసెల ప్రాజెక్టును విస్మరిస్తే సహించబోము
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజాస్వామ్య విలువల గురించి ఎన్నికలకు ముందు మాట్లాడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటికి తూట్లు పొడుస్తోందని, అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీల అమలునూ విస్మరించిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన గురువారం జరిగింది. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన యుటిఎఫ్ నాయకులపై, ప్రజా సంఘాలపై కూటమి నేతలు బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇవ్వకుండా మొండి చేయి చూపారని, పంట దిగుబడులు తగ్గడంతోపాటు మద్దతు ధరలు సైతం లేకపోవడంతో రైతులు అల్లాడుతున్నారని చెప్పారు. రైతుల పక్షాన మాట్లాడిన రైతుసంఘం నాయకులను టిడిపి నాయకులు బెదిరిస్తున్నారు. వలసలు నివారించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి వలసలు నివారించాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పనుల కోసం కూలీలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్న క్రమంలో ప్రమాదాలకు గురై ఇటీవల ఆరుగురు చనిపోగా 70 మందికి పైగా గాయపడ్డారని, మృతుల

▶ 2లో

గుంటూరు కోర్టుకు సాయి సాధన చిట్ ఫండ్ కేసు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట సాయి సాధన చిట్ ఫండ్స్ ఖాతాదారులు, డిపాజిట్ దారులను భారీ స్థాయిలో మోసగించినట్లు వేలూరు సుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసు గుంటూరులోని 6 వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసును గుంటూరు 6వ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టుకు బదిలీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక 13వ అదనపు జిల్లా న్యాయస్థానంలో చిట్ ఫండ్ ఎమ్‌డి పాలడుగు పుల్లారావు కుటుంబ సభ్యులు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా గుంటూరు జిల్లాప్రధాన న్యాయ స్థానానికి బదిలీ అయింది. ఈ మేరకు గురువారం నరసరావుపేట 13వ అదనపు జిల్లా న్యాయస్థానం ఎపిపి మల్లారెడ్డి కోర్టులో రిప్రజెంటేషన్ చేశారు. ఈ కేసులో సంస్థతో పాటు మరో ఆరుగుర్ని పోలీసులు నిందితులుగా పేర్కొన్నారు. పాలడుగు పుల్లారావు, ఆయన భార్య వాణిశ్రీ, కుమారుడు పవన్ కుమార్, కుమార్తె శ్రీహర్షవర్ధిని, అల్లుడు ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ నూకవరపు రాజా రమేష్, నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామానికి చెందిన గాలి కోటయ్య ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.



డిఇ విజయలక్ష్మి కి వినతిపత్రం ఇస్తున్న రైతులు, రైతు సంఘాల నాయకులు

ఇప్పుడు నీరివ్వకుంటే పంటంతా తాలే


రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో అధికారులకు వీరవట్నం రైతుల వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వారాబందీ అమలులో నేపథ్యంలో ఎండ తీవ్రతకు మిర్చి పైరు ఎండిపోతోందని, నీరు విడుదల చేసి పైర్లను కాపాడాలని రొంపిచర్ల మండలం వీరవట్నం గ్రామ రైతులు కోరారు. ఈ మేరకు రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట లింగంగుంట్లలోని నాగార్జున సాగర్ సంతగుడిపాడు సర్కిల్ డిఇ ఎస్.విజయలక్ష్మికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ దశలో సాగునీరు ఇవ్వకపోతే తీవ్రంగా నష్టపోతామని వాపోయారు. ఈ సందర్భంగా రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ రూ.లక్షల పెట్టుబడులు ఒకవైపు చీడపీడల బెడద మరోవైపు ధరలు లేమితో తీవ్ర ఆందోళనలో ఉన్న రైతులకు నీటి కష్టాలు తోడు కావడంతో మరింత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. నాగార్జున సాగర్ జలాశయంలో గతంలో డెడ్ స్టోరేజ్ ఉన్న సమయంలో కూడా సాగుకు సరిపడా నీరు విడుదల చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడుతూ రైతులు ఏయే పంటలు సాగు చేశారు? ఎన్ని రోజులు పాటు ఎంత మేర నీటి

▶ 2లో

ఊయల తాడు బిగిసి బాలుడు మృతి 2లో



రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.24 (శుక్రవారం - సాయంత్రం)

సహర్ : 4.55 (శనివారం - ఉదయం)

డబ్బు విషయంలో సన్నిహితులకు వివాదం

ఆస్పత్రి ఉద్యోగిని హత్య

ప్రజాశక్తి - పిడుగురాళ్ల

సన్నిహితంగా మెలిగే ఇద్దరి మధ్య డబ్బు వద్ద వచ్చిన వివాదం మహిళ హత్యకు దారితీసిన ఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం... మాచవరం ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ అధికారిగా పనిచేస్తున్న వాసుపల్లి సీతారత్నం(61), అదే వైద్యశాల సూపర్వైజర్ శ్రీనివాసరావు సన్నిహితంగా ఉంటూ ఉంటారు. వీరికి డబ్బుల విషయంలో గురువారం సాయంత్రం వివాదం వచ్చింది. సీతారత్నంను శ్రీనివాసరావు నెట్టడంతో ఆమె తల గొడకు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. నిందితుడు శ్రీనివాసరావు సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, మృతురాలు సీతారత్నం సొంత గ్రామం కృష్ణాజిల్లా ఏలూరు సమీపంలోని గ్రామం. ఈమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సతారత్నం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాస్పత్రికి తలించి కేసు దర్యాప్తు చేస్గున్నట్లు పట్టణ సిఐ వెంకటరావు తెలిపారు.

ఇప్పుడు నీరివ్వకుంటే పంటంతా తాలే

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలు ఉన్నాయో ఎన్ఎస్.పి అధికారుల దగ్గర వివరాలు లేకపోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. సాగులో ఉన్న మిర్చి, మొక్కజొన్న, దాళ్వ వరిసాగు ఇతర కూరగాయ పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టపోకుండా ఉండాలంటే ఏప్రిల్ 20 వరకు సాగునీరు ఇవ్వాలని చెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని, తక్షణమే నీరు విడుదల చేస్తామని డిఇ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు ఎం వెంకట్రావు, నరేష్, వెంకట సుబ్బారావు, ఆంజనేయులు, వెంకటాద్రి, హరిబాబు, అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిర్వహణ సరిగా లేదు

వెలగటూరి వెంకట సుబ్బారావు, మిర్చి రైతు, వీరవట్నం.



కాల్వలపై లస్కర్లు సక్రమంగా లేకపోవడంతో పొలాలకు నీరు పెట్టుకునే క్రమంలో కొంత సంయమనం కోల్పోతు న్నారు. మూడెకరాల్లో మిర్చి సాగు చేస్తే ఆశించిన మేర దిగుబడి లేదు. రూ.5.50 లక్షలు పెట్టుబడి పెట్టాను.

నిద్రాహారాలు మానుకుని పొలంలోనే

ఎం.ఆంజనేయులు, మిర్చిరైతు, వీరవట్నం.



వారాబంది సక్రమంగా అమలు చేసి కాల్వకు సరిపడా నీరు విడుదల చేస్తే పొలాలు తడుపుకునే అవకాశం ఉంటుంది. అరకొర నీరు వదలడం వల్ల పొలం వరకు వచ్చిన నీరు పొలంలోకి వెళ్లబోయే సరికి కాల్వ ఆగిపోవడంతో ప్రయోజనం ఉండడం లేదు. పొలాలు పూర్తి స్థాయిలో తడిచే వరకు నీరు ఇవ్వాలి. సాగు నీరు కోసం నిద్రాహారాలు మాని పగలు రాత్రి తేడా తెలియకుండా పొలంలోనే ఉంటున్నాం.

నీరివ్వకుంటే పైరంతా తాలు

ఎం.తిరుపతయ్య, కౌలురైతు, ఇక్కుర్రు,నరసరావుపేట మండలం.



ఆరెకరాలు కౌలుకు తీసుకొని మాగాణి సాగు చేపట్టాను. రబీలో వేసిన పంటకు తెగుళ్ల సోకడంతో ఆశించిన మేర దిగుబడులు రాక కొంత నష్టపోయాను. నష్టాన్ని అధిగమించేందుకు దాళ్వ సాగు చేపడితే అంతా బాగుంది అనుకునేలోగా వారాబందీ ప్రకటన కొంత నిరాశ కలిగించింది. వారాబందీ అమలులో ఉన్నప్పటికీ వచ్చేనెల 20వ తేదీ వరకు సాగు నీరు ఇవ్వాలి. లేకుంటే పొట్ట దశలో ఉన్న పైరు తాలుగా మారే ప్రమాదం ఉంది.

రైలు కింద పడి యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - పెదకాకాని : రైలు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలోని అండర్ బ్రిడ్జి సమీపంలో జరిగింది. గుర్తు తెలియని మృదేహం రైల్వే ట్రాక్ మీద పడి ఉండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం ట్యాంక్‌డ్రైవర్‌గా పనిచేసే, పెదకాకాని సుందరయ్య కాలానికి చెందిన పంది గోపికృష్ణ (32)గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఊయల తాడు బిగిసి బాలుడు మృతి

ప్రజాశక్తి - రెంటచింతల



ఊయల తాడు బిగిసుకుని బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం జరిగింది. స్థానిక ఆంజనేయ స్వామి మాన్యంలో నివాసముంటున్న సలిబండ్ల రాజారెడ్డి కుమారుడు ఆద్విక్‌రెడ్డి (10) స్థానిక ఫాతిమా స్కూలులో ఐదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు గురువారం వెళ్లని బాలుడు ఇంట్లోని ఊయలను ఊగడంలో భాగంగా గిరగిరా తిరగుతుండగా తాగు మెడకు బిగుసుకుని ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు. దంపతులకు ఆద్విక్‌రెడ్డితోపాటు మరో కుమార్తె అశ్విక ఉండగా ఒక్కగానొక్క కొడుకు మృతితో ఆ కుటుంబం తల్లడిలిపోతోంది.

విలువలు, హామీలకు కూటమి తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేయాలని కోరారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోర్టులను రద్దుచేసి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యోచనను మానుకుని పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. బనకచర్ల పేరుతో వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేస్తే సహించబోమని, ప్రజలను, రైతులను ఏకం చేసి పోరాడతామని ఉద్ఘాటించారు. వెనుబడిన పల్నాడు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరుతూ సిపిఎం చేపట్టే పోరాటాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, జి.రవిబాబు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఉన్న ఆమెను సిఐటియు, ఐద్వా, ఇతర ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. అనంతరం ఇతర అంగ్వాడీలంతా కలిసి స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద ఆందోళనకు చేసి కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ మాధవికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడినుండి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయం వద్దకు వెళ్లాలని బయలుదేరిన అంగన్వాడి టీచర్లను, ప్రజాసంఘాల నాయకులను పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. అయినా ప్రదర్శనను కొనసాగించేందుకు సిద్ధమైన వారిని పోలీసులు ఆటోల్లో ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. దీంతో ఆర్డీవో కార్యాలయం వద్దే వారు ఆందోళనకు దిగడంతోపాటు ఆర్డీవో రమణకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సత్తెనపల్లి మండల కార్యదర్శి పి.మహేష్, ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో అనేక రకాల బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న అంగన్వాడీలపై వేధింపులు, కక్ష సాధింపులు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కె.సుజాత, సెక్టార్ లీడర్ అంజని మాట్లాడుతూ టీచర్ జ్యోతిపై అధికారులతోపాటు కొంతమంది విలేకర్లు సైతం వేధింపులకు పాల్పడ్డారని విమర్శించారు. అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజకుమార్, అంగన్వాడీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల మండలంలోని విప్పర్లరెడ్డిపాలెం గ్రామం తిరుమల వైన్స్, ఆరేపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వైన్స్ మద్యం దుకాణాలను గురువారం ఎక్సైజ్ సిఐ డి.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రసాయనిక పరీక్షల నిమిత్తం దుకాణాల నుండి మద్యం సీసాలను సేకరించినట్లు సీఐ తెలిపారు. మద్యం దుకాణాల లైసెన్స్ దారులు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోనే మద్యం దుకాణాలు నిర్వహించాలన్నారు. ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించాలని, లూజుగా విక్రయించడం నేరమని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమన్నారు. ఆయన తోపాటు ఎక్సైజ్ ఎస్సై కె.శ్రీనివాసరావు ఉన్నారు.

ఏ రంగంలో రాణించాలన్నా మానసిక ధృడత్వం అవసరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎందులో రాణించాలన్నా మానసిక ధృడత్వం కలిగియుండాలని సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ రావలి శాంతివర్ధన్ అన్నారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు 'మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్'పై శాంతివర్ధన్ గురువారం అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలన్నారు. పురుషులతో పాటు అన్ని రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారని, బాలికలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.బాలశౌరీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, రాయపూడి
టెండరు ప్రకటన

తేదీ-20-3-2025

గుంటూరు జిల్లా,తుళ్ళూరు మండలం,రాయపూడి గ్రామ పంచాయితీకి 2025-26 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 27-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30 ని౹౹ఎలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2025-26 సం౹౹నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావత్తు	రూ.200-00
02.	2025-26 సం౹౹నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	200-00
03.	2025-26 సం౹౹నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	200-00
04.	2025-26 సం౹౹నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	100-00
05.	2025-26 సం౹౹నకు గ్రామ పంచాయితీ లో టెండరు పద్దతి పై పని చేయుటకు పోస్టులు -11 ఒక్కొక్క పోస్టు కి టెండరు ధరావత్తు 1.స్వీపర్ (కం) అటెండర్ పోస్టులు -1 2.ఎలక్ట్రీషియన్ పోస్ట్ -1 3.స్వీపర్, పోస్టులు -6 4. వాల్వ్ ఆపరేటర్ పోస్టు -1 5. మోటార్ డ్రైవర్ పోస్టు -1 6. శానిటరీ మేస్త్రి పోస్టు -1	రూ.50-00

(సం॥) పి.మల్లిఖార్జునరావు
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, రాయపూడి

గ్రామ పంచాయతీ కార్యాలయము ప్రత్తిపాడు
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 13/2025, **తేది 15-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు, వీధి లైట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, స్విచ్ బోర్డు ఆపరేటరు కం స్వీపరు వ్యక్తి సేవలు మరియు 2025-26 సం నకు ప్రజారోగ్య సామానులు, P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు మరియు స్టేషనరి సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 22-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును, టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పని వేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ పోస్టనకు.	19	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై మోటార్ ఆపరేటర్ పోస్ట్ నకు.	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఎలేక్ట్రిషియన్ పోస్ట్ నకు.	1	రూ.100
4.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ కం స్విచ్ బోర్డు ఆపరేటర్ పోస్ట్ నకు.	1	రూ.100
5.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఫిట్టరు కం ఆపటర్ పోస్ట్ నకు.	1	రూ.100
6.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ట్యాంక్ వాచ్ మెన్ పోస్ట్ నకు.	2	రూ.100
7.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఫిట్టర్ పోస్ట్ నకు.	1	రూ..100
8.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై శానిటరీ మేస్త్రి పోస్ట్ నకు.		రూ.100
9.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
10.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
11.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
12.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- ప్రత్తిపాడు
తేది :- 15-3-2025

సం॥ షేక్. జి. ఖాజా
పంచాయతీ కార్యదర్శి,
ప్రత్తిపాడు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయము తుమ్మలపాలెం
టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: 13/2025, **తేది 15-03-2025.**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, తుమ్మలపాలెం గ్రామ పంచాయతి కి 2025-26 సం నకు ఈ దిగువ షెడ్యుల్లో చూపబడిన విధముగా ప్రజారోగ్య పనులు చేయుటకు వ్యక్తులు సేవలు, రక్షిత మంచినీటి పథకమునకు చెందిన పనులు చేయుటకు వ్యక్తుల సేవలు వీధి లెట్లు రిపేర్ చేయు వ్యక్తి సేవలు, 2025-26 సం P.W.S. స్కీమ్ సామానులు, విద్యుత్ విడి భాగములు, మరియు స్టేషనర్ నకు ప్రజారోగ్య సామానులు సామానులు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో పంచాయతి కార్యదర్శి గారిచే గాని, వారిచే అనుమతి పొందిన వారిచే గాని 24-03-2025 మధ్యాహ్నం గం.1-00 ల వరకు అదేరోజు సాయంత్రం గం. 4-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ దాఖలు చేయువారు టెండర్ ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండర్ ఫారంకు జతపరచవలెను. టెండర్ షరతులు ఇతర వివరములు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవలయును.

షెడ్యూలు

వ నెం	టెండర్ వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు 1 పోస్టు కి రూ
1	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై స్వీపర్ పోస్టనకు.	9	రూ.100
2.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై మోటార్ ఆపరేటర్ పోస్ట్ నకు.	1	రూ.100
3.	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఎలేక్ట్రిషియన్ పోస్ట్ నకు.	1	రూ.100
4..	2025-26 వ సం॥ మునకు టెండర్ పద్దతి పై ఫిట్టర్ పోస్ట్ నకు.	1	రూ..100
5.	2025-26 వ సం॥ మునకు ప్రజారోగ్య సామానులు సప్లైచేయుట.		రూ.200
6.	2025-26 వ సం॥ మునకు P.W.S. స్కీమ్ సామానులు సప్లైచేయుట.		రూ.200
7.	2025-26 వ సం॥ మునకు విద్యుత్ విడి భాగములు సప్లైచేయుట.		రూ.200
8.	2025-26 వ సం॥ మునకు స్టేషనరి సామానులు సప్లైచేయుట.		రూ.200

స్థలము :- తుమ్మలపాలెం
తేది :-15-3-2025

సం॥ షేక్. జి. ఖాజా
పంచాయతీ కార్యదర్శి,
తుమ్మలపాలెం గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయితీ కార్యాలయం, తూములూరు
టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 01/2025 **తేది: 20/03/2025**

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము తూములూరు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ టెండర్లను ది. 27-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునకి గాని వారి అనుమతి పొడిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాణి టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వికరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్
1.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు స్వీపర్లు గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -3	50
2.	టెండర్ పద్ధతి పైది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు PWS ఆపరేటర్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50
3.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు ఎలక్ట్రిషియన్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50
4.	టెండర్ పద్ధతి పై ది 01-04-2025నుండి ది 31-04-2026 వరకు కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయుటకు మొత్తం ఖాళీలు -1	50
5.	గ్రామ పంచాయితీకి బల్ల రిక్షాలు సప్లయ్ చేయుట	50
6.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లయ్ చేయుట	50
7.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునకు అవసరమైన PWS సామాన్లు సప్లయ్ చేయుట	50
8.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునకు అవసరమైన పంపు సామాన్లు సప్లయ్ చేయుట	50
9.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లయ్ చేయుట	50

(సం॥) గరికపాటి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, తూములూరు

గ్రామ పంచాయతీ కార్యాలయము-దుగ్గిరాల
దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. **తేది:- 20-03-2025**

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలము, దుగ్గిరాల గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే ది. 25-03-2025 మధ్యాహ్నం 3.00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు. షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణం తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పు చేయుటకు కార్యదర్శికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	2025-2026 సం., నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుటకు	100-00
2	2025-2026 సం., నకు పంపు సామాన్లు సరఫరా చేయుటకు	100-00
3	2025-2026 సం., నకు స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు	100-00
4	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై స్వీపరు పోస్టులు 16 మనుషుల సర్వీసు కొరకు (01-04-2025 నుండి 31-03-2026 వరకు)	100-00 (ఒక్కో పోస్టునకు)
5	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై పంపు మెకానిక్ సర్వీసు కొరకు-1	100-00
6	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై ఎలక్ట్రీషియన్ సర్వీసు కొరకు-1	100-00
7	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై ట్రాక్టర్ డ్రైవర్లు సర్వీసు-2	100-00
8.	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై కంప్యూటర్ ఆపరేటర్ సర్వీసు-1	100-00
9.	2025-2026 సం., నకు టెండరు పద్దతిపై పార్కువాచర్ సర్వీసు-1	100-00

సం// కె.వివేకానంద
పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ, దుగ్గిరాల

గ్రామ పంచాయితీ కార్యాలయము, కఠెవరం
టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, కఠెవరం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 28-03-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం 12-30 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరాలు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం౹౹నకు గ్రామపంచాయతీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200-00
2.	2025-26 సం౹౹నకు గ్రామపంచాయతీకి అవసరమగు వీధి విద్యుత్ సామానులు సరఫరా చేయుట	200-00
3.	2025-26 సం౹౹నకు గ్రామపంచాయతీకి అవసరమగు పంపు సామానులు సరఫరా చేయుట	200-00
4.	2025-26 సం౹౹నకు గ్రామపంచాయతీకి అవసరమగు స్టేషనరీ సామానులు సామానులు సరఫరా చేయుట	200-00
5.	2025-26 సం౹౹నకు టెండరు పద్దతిపై స్వీపరు పోస్టులు 7 మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00 (ఒక్కో పోస్టుకు)
6.	2025-26 సం౹౹నకు టెండరు పద్దతిపై డ్రైన్ క్లీనర్ పోస్టులు (5) మనుషుల సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00 (ఒక్కో పోస్టుకు)
7.	2025-26 సం౹౹నకు టెండరు పద్దతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
8.	2025-26 సం౹౹నకు టెండరు పద్దతిపై కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00
9.	2025-26 సం౹౹నకు టెండరు పద్దతిపై పారిశుధ్య ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2025 నుండి 31-3-2026)	100-00

(సం॥) ఎం.గౌతమ్ (F.A.C.)
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కఠెవరం

In the Court of the IInd Addl. Civil Judge (Senior Division) VIJAYAWADA
I.P.No. 79/2024

Between:
1. Ganugapenta Siva Reddy -- Petitioner
and
Saikam Mallikarjuna Reddy and 7 others -- Respondents

To,
1) Saikam Mallikarjuna Reddy, S/o. Narsa Reddy, Retd. Employee, R/o. 5th line, RTC Colony, Old Guntur. Guntur District - R1
2) Dornala Venkateswara Reddy S/o. Megi Reddy, R/o. D.No. 24-25-71/A, Rangaiah Street, Durgapuram, Vijayawada NTR District - R5
3) Tippasani Anji Reddy, S/o. Sambi Reddy, R/o. Lachanagudipudi, Tadikonda, Guntur District - R6

పై నెంబరు I.P. లోని రెస్పాండెంట్స్ అయిన R1, R5 మరియు R6 అయిన మీకు మీ హాజరు నిమిత్తము ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది. 28-4-2025న ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయ వాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను లేని యెడల పై పిటీషను మీకు పరోక్షముగా తీర్మానింపబడును.

శ్రీ కోర్టువారి ఉత్తరుల ప్రకారం

Y. ఉమామహేశ్వరరావు
పిటీషనరు తరపున న్యాయవాది
విజయవాడ. సెల్: 9346651714

Notice
IN THE COURT OF THE IV ADDL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
I.A.No.498/2023 in I.A.No.336/2023 in O.S.No.340/2013

Between:
Nemalikanti Ananda Rao(Died-D1) & Others. ... Petitioners
And
T.Patcha Samba Siva Rao (plaintiff) and Others ..... Respondents

To,
R-6: Vallabhaneni Nagendram,R/o.3/4 Vidyanagar, Guntur.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.లో 6వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.26-03-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:26-03-2025

డి.వియస్.ప్రకాశ్ రావు,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు,
సెల్:9441665577

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVI-SON) AT : NARASARAOPET
A.S. NO. 196/2024

Between :
State Bank of India (Agrl. Development Branch), Prakash Nagar rep by its Branch Manager .... Appellant / Plaintiff
AND
1) Muppala Venkata Krishna Rao,
2) M/s Pushpavathi Cold Storage Pvt. Limited, rep. by its Managing Director .... Respondents / Defendants

To,
R1 : Muppala Venkata Krishna Rao S/o Venkateswarlu, Hindu, age about 45 years, Agriculturist R/o Yellamanda Village, Narasaraopet Mandal, Palnadu Dist. JCJC Narasarao Pet.

పై నెంబరు గల అప్పీలులో మీకు ఎన్నిసార్లు అపీలు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నారని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకపోవటం వలన కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు అపీలు నోటీసులు కోర్టువారు జారీ చేసియున్నారు. కనుక వాయిదా ది. 17-4-2025న మీరుగానీ, మీ వకీలు ద్వారా గానీ, హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మిమ్మల్ని పరోక్షంగా తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)

వాయిదాతేది : 17-4-2025

జి.సుధీర్‌కుమార్,
అడ్వకేట్, నరసరావుపేట.

ఇకెవైసి కాని రేషన్ కార్డుల రద్దు

ప్రజాశక్తి - కారంపూడి

రేషన్ కార్డు ఉన్నవారంతా ఇకెవైసి చేయించుకోవాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ చెప్పారు. మండలంలో ఇకెవైసి కాని రేషన్ కార్డులు 6 వేలకుపైగా ఉండగా ఆ జాబితాను రేషన్ డీలర్లకు అందించామని, ఆ జాబితాలో పేరున్నవారు త్వరితగతిన నమోదు చేయించుకోవాలని సూచించారు. లేకుంటే రేషన్ కార్డులను తొలగించే అవకాశం ఉందని, సంక్షేమ పథకాలూ అందవని అన్నారు.



ఫ్ల కార్డులతో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

డ్రగ్స్ వద్దు బ్రో ...

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జీవితాలను చిత్తు చేస్తున్నాయని, అనేక దుష్పరిణామాలకు కారణమవుతున్నాయని రూరల్ ఇన్‌చార్జి ఎస్ఐ వి.నరసింహులు అన్నారు. డ్రగ్స్‌ను నివారించేందుకు ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అని పిలుపునివ్వడంతో గురువారం మాచర్ల రూరల్ పోలీసులు రాయవరం జంక్షన్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలు గురించి వాహనదారులకు వివరించారు. మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు

ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం

వైసిపి రాష్ట్ర కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగిన వారిపై కేసులు బనాయిస్తూ ప్రజల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి విమర్శించారు. వినుకొండకు గురువారం వచ్చిన ఆయన స్థానిక వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఈపూరు మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన వైసిపి వైస్ ఎంపిపి కొడవర్తి నాగేశ్వరరావు సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వం పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని విమర్శించినందుకు పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, దీనిపై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా ఈపూరు పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టి స్టేషన్ బెయిల్‌పై వదిలేశారని తెలిపారు. వైసిపి నాయకుడు రషీద్‌ను దారుణంగా హత్య చేశారని, 10 నెలల క్రితం ఎరుగుపాలెంలో ఒక మహిళను అత్యాచారం చేసి హత్య చేశారని అన్నారు. వీటన్నింటిలోనూ వైసిపి కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వినుకొండలో దారుణాలు, అక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొనేందుకు వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. సమావేశంలో వైసిపి లీగల్ సెల్ పల్నాడు జిల్లా నాయకులు అనురాధ, ప్రసాద్ పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి, బ్రహ్మనాయుడు





నరసరావుపేట, పిడుగురాళ్లలో ఆందోళన

చాకిరి చేస్తున్నా చులకన చూపు

- మున్సిపల్ పారిశుధ్య కార్మికుల అక్రమ తొలగింపులు
- కనీస వేతనాలు అటుంచి ఉన్న జీతాలైనా ఇవ్వని వైనం
- పలుచోట్ల ఆందోళనలు, మద్దతు సమావేశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చేసిన పని దినాలకు వేతనాలు ఇవ్వాలని అడిగితే ఇష్టమైతే చేయండి లేకపోతే రావొద్దని మున్సిపల్ కమిషనర్ మాట్లాడడం తగదని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ మసూద్ అన్నారు. అధికారుల తీరును నిరసిస్తూ మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం చేపట్టిన ఆందోళన గురువారమూ కొనసాగించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి, సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసిన అనంతరం ఆందోళన చేపట్టారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతకు, ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడే మున్సిపల్ కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్య వీడాలన్నారు. 30 రోజులు పనిచేస్తే 15 రోజులకు వేతనాలు ఇవ్వడం ద్వారా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఆప్కాస్‌లో పేర్లు నమోదైనా కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వడం లేదని, రక్షణ పరికరాలూ ఇవ్వడం లేదని విమర్శించారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఆందోళనకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్, కార్మికులు సమాధానం, ఇంద్రయ్య, జె.శ్రీను, దేవదానం, వీరయ్య, రాజు, ఖాదర్‌బాష, సాంబయ్య, జగన్నాథం, నాగరాణి, మల్లేశ్వరి, వీరమ్మ, లత, నాగమణి, సెల్మీ పాల్గొన్నారు.



మాచర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్ పి.శ్రీధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలతోపాటు చెప్పులు, సబ్బులు, నూనెలు, యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని, మస్టర్ పాయింట్లను ఐదు చోట్ల కాకుండా ఒకేచోట నిర్వహించాలని కోరారు. ఎండ తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, పండగ సెలవులు, క్యాజువల లీవులు, అమలు చేయాలని, టిఎల్‌ఎఫ్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయం నుండి పనిచేస్తున్న కార్మికులను వెంటనే ఆప్కాస్‌లో చేర్చాలని, అకారణంగా తొలగించిన కాంద్రగుంట మేరమ్మని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పనిభారం తగ్గించాలని, అదనపు పనులు చేసిన కార్మికులకు రెండు ఆఫ్ డ్యూటీలు కలిసి ఒకరోజుగా పరిగణించాలన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో కె.కొండలు, ప్రతాప్, మార్తమ్మ, డి.పరమేశు, సిహెచ్.పద్మ, మేరీగ్రేస్, దేవి, ఎలమంద, కె.సాగర్, బి.పార్వతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వాలు మారిన ప్రతిసారి చిరు ఉద్యోగుల జీవితాలతో చెలగాటం సరికాదని సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో అఖిలపక్ష సమావేశం గురువారం జరిగింది. నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కొందరు మున్సిపాలిటిలో ఎలాంటి విధులు నిర్వహించకుండా మున్సిపల్ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకొని జీతాలు పొందారని, నిజాయితీగా పనిచేసిన కార్మికులను మాత్రం తొలగిస్తున్నారని అన్నారు. వైసిపి వారి ఇళ్లల్లో పని చేశారని కొందరిని, మరికొన్ని కారణలతో పని చేసే కార్మికులను మున్సిపల్ పాలకవర్గం పనుల్లోకి తీసుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేసే కార్మికుల పట్ల సానుభూతిని ప్రదర్శించి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేకుంటే ఐక్య ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఎం.బాబురావు, ఎన్.రంగస్వామి, ఎం.కుమార్, జి.సైదులు, జి.అప్పారావు, ఎస్ఎమ్‌డి బాషా పాల్గొన్నారు.

ద్వారానికి ఎమ్మెల్యే పుల్లారావు పేరుపై వైసిపి వాకౌట్

- వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం - తాగునీరు, కుక్కల బెడదపై ప్రశ్నించిన కౌన్సిలర్లు
- టిడిపి, వైసిపి పరస్పర ఆరోపణలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట



మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్.. ఇన్‌సెట్‌లో చైర్మన్ రఫాని



పరస్పర ఆరోపణలు, ప్రశ్నలతో వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం సాగగా పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్‌లో కోటప్పకొండకు వెళ్లేదారిలో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేరు పెట్టాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా వైసిపి కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. ఆర్చి నిర్మాణానికి విడదల రజిని సొంత నిధులు కేటాయించారని, అందుకే ఆమె పేరు పెట్టారని చెప్పారు.

మున్సిపల్ కౌన్సిపల్ సమావేశం కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన గురువారం నిర్వహించారు. 42 అంశాలతో కూడిన ఎజెండా చదవడం పూర్తి కాగానే టిడిపి పక్ష కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నరసరావుపేట రోడ్డులోని మాజీ మంత్రి విడదల రజిని ఇంటి నిర్మాణంలో డ్రెయిన్ల డైవర్షన్ మార్చారని, దీనిపై ఎన్నిసార్లు చెప్పిన టౌన్‌ప్లానింగ్ అధికారుల్లో చలనం లేదని విమర్శించారు. నరసరావుపేట రోడ్డులో ఓ భవనాన్ని రోడ్డు ఆక్రమించి నిర్మించారని చెప్పారు. వైసిపి కౌన్సిలర్ వలేటి లక్ష్మీనారాయణ, యూసఫ్‌ఆలీ స్పందిస్తూ రజినీ నిర్మాణంపై చర్యలు తీసుకునే ముందు పట్టణంలోని అన్ని అక్రమ నిర్మాణాలపైనా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇరు పక్షాలకు వాగ్వాదం తలెత్తింది. ఇదిలా ఉండగా తాను ఎస్టీని కావడం వల్ల తాను చెప్పిన అంశాలపై స్పందించడం లేదని వైసిపి కౌన్సిలర్ కోట్యా నాయ క్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డు పరిధిలో 15 సెంట్ల రిజర్వ్ స్థలం ఆక్రమణకు గురైందన్నారు. కమిషనర్ శ్రీహరిబాబు స్పందిస్తూ ఖాళీ చేయించేందుకు ప్రయత్నించగా ఆక్రమించుకున్న వారు ఆత్మహత్యాయత్నం చేశారని చెప్పారు. లీకుల పేరుతో నీటి సరఫరాను నిలిపేస్తున్నారని, ట్యాంకర్లయినా పంపకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి సభ్యుడు బేరింగ్ మౌలాలి అన్నారు. గతంలో తాగునీరు సరఫరా చేసిన ట్యాంకర్లకు డబ్బులివ్వలేదన్నారు. నిధుల లభ్యత అధారంగా బిల్లులు మంజూరు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారు. కుక్కల బెడదపై పలువురు కౌన్సిలర్లు ప్రస్తావించగా ఇప్పటికే 100 కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేయించామని, మిగతా వాటికీ చేయిస్తామని కమిషనర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

25న ఎంటిఎంసి వద్ద ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలపై ఈ నెల 25న ఎంటిఎంసి కార్యాలయం వద్ద, తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు కోరారు. గురువారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ రూరల్ మండల సమావేశం డి .నరసింహారావు అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ఈమని అప్పారావు మాట్లాడుతూ మంగళగిరి మండలంలోని గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేసిన తర్వాత అనేక సమస్యలు తాండవిస్తున్నాయని, ఏ సమస్య అయినా సచివాలయం అధికారులు దృష్టికి తీసుకెళ్తే ఇక్కడ కాదు మంగళగిరి వెళ్ళమని చెబుతున్నారని ఏ సమస్య పరిష్కారం కాకుండా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అలాగే మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ఆత్మకూరులో రెండు మూడు రోజులకు ఒకసారి అరగంట మాత్రమే దళితవాడకు మంచినీరు వస్తున్నాయని , కాజా లోని ఎస్టీ కాలనీకి రోజు మంచినీళ్లు వస్తున్నప్పటికీ ఏ టైం లో వస్తాయో తెలియకుండా ఉందని కుటుంబంలో ఒకరు పనికి వెళ్లకుండా మంచినీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. కాజ, చిన్నకాకాని, ఆత్మకూరు పెద్దవడ్లపూడిలో వందలాదిమంది ప్రభుత్వ భూములలోను, చెరువు పోరంబాక భూములలోను ,ఇల్లు నిర్మాణం చేసుకొని గత అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని, టిడిపి కూటమి ఎన్నికల సమయంలో అందరికీ పట్టాలిస్తామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినప్పటికీ ఇళ్ల పట్టాలు ఊసే ఎత్తటం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం వందలాదిమంది ఇల్లు లేని పేదలకు రాజధానిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని కూటమి ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని,పేదల నివాసం ఉన్న చోటే ఇళ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని అది ఇంతవరకు అమలు చేయలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఈ సమస్యలపై 25వ తేదీన మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, నాయకులు జి. అజయ్, జి. బాబు వరప్రసాద్ ,కే .శివశంకర్రావు, ముసలి పకీరయ్య, వల్లూరి భారతి తదితరులు పాల్గొన్నారు.



జెడ్పి స్థలాలు ఆక్రమించి విక్రయానికి ఏరాట్లు

పేరేచర్ల కైలసగిరి వద్ద అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల కైలాసగిరి కొండ పక్కనే ఉన్న జిల్లా పరిషత్తు స్థలాలను గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకున్నారు. సర్వే నెంబర్ల వివరాలను మార్చి కొనుగోలుదారులకు కబ్జాదారులు విక్రయానికి సిద్ధంగా ఉంచారు. గురువారం ఆ స్థలాల వద్ద పిచ్చి చెట్లను తొలగిస్తుండగా సమాచారం తెలుసుకున్న మేడికొండూరు జిల్లా పరిషత్ సభ్యులు కందుల సిద్దయ్య, ఇన్చార్జి ఎంపీడీవో పాటిబండ్ల పూర్ణ శంకర్రావు, రెవెన్యూ అధికారులు ఆక్రమించుకొని విక్రయించేందుకు సిద్ధం చేస్తున్న స్థలాల వద్దకు వెళ్లి పరిశీలించారు. కైలాసగిరి సర్వే నెంబరు 581 లోని 63 ఎకరాల 60 సెంట్లు జిల్లా పరిషత్ స్థలం ఉంది. కైలాసగిరి కొండ పక్కనే అక్కడక్కడ నాలుగు సెంట్లు, ఆరు సెంట్లు చొప్పున ఆక్రమణదారులు కబ్జా చేశారు. ఈ స్థలాలు జిల్లా పరిషత్తు స్థలములోని సర్వే నెంబరు 581 లోని స్థలాలుగా రెవెన్యూ అధికారులు గుర్తించారు. జడ్పి స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు బౌండరీ రాళ్ళను ఏర్పాటు చేయనున్నట్లు ఇన్చార్జి ఎంపిడిఓ శంకర్రావు తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

మందుబాబులు వీరంగం వేస్తున్నారు..

టిడ్కో గృహాల్లో కనీస వసతులు కల్పించాలి : సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందానికి స్థానికుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



మాట్లాడుతున్న ఎం భాగ్యరాజు

సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిడమర్రు టలో కొనసాగింది. ఈ సందర్భంగా టిడ్కో గృహాలను పరిశీలించారు. గృహస్తులు పలు సమస్యలు బృంద నాయకులకు తెలిపారు. కనీస మౌలిక వసతులు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందన్నారు. చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వల్ల బయట నుండి మందు బాబులు వచ్చి ప్రతిరోజు మందు తాగుతూ సీసాలు పగల కొడుతూ వీరంగం చేస్తున్నారని, అడిగిన వారిని నీకే సంబంధం అని చెప్పేసి బెదిరిస్తున్నారని అన్నారు పై సమస్యపై రూరల్ సిఐ దృష్టికి తీసుకెళ్లామని అప్పట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటికీ కాలేదని ఈపుటికైనా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చుట్టూ పిచ్చి కంప మొలచి పాములు వస్తున్నాయన్నారు. గత తొమ్మిది సంవత్సరాలాగా రాజధాని గ్రామాల్లో పనులు లేక నానా ఇబ్బందులు పడతా ఉంటే ప్రభుత్వం ఇచ్చే రాజధాని సామాజిక పెన్షన్ కుటుంబ పోషణకే సరిపోకపోతుంటే బ్యాంకు మేనేజర్లు టిడ్కో గృహాల బకాయలు చెల్లించాలని రాజధాని సామాజి పెన్షన్ లో కట్ చేసుకొని మిగిలిన డబ్బులు ఇస్తా ఉన్నారని దీని ద్వారా కుటుంబ పోషణ భారంగా ఉందని, రాజధానిలో నిర్మాణం చేసిన టిడ్కో గృహాల రుణాలను రద్దు చేయాలని సిపిఎం బృందానికి గృహాల లబ్ధిదారులు విన్నవించు కున్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని రాజధాని డివిజన్ కమిటీ సభ్యులు ఎం భాగ్యరాజ్, సిపిఎం పార్టీ సభ్యులు కే వీరయ్య, ఎమ్మెల మరియదాస్, ఎం రాజముని, ఎం సునీల్ పాల్గొన్నారు.

ఆగని కరెంటు ఛార్జీల బాదుడు

ప్రజాశక్తి- తాడేపల్లి




విద్యుత్ షాకులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

జగన్ సర్కార్ పోయి - బాబు సర్కార్ వచ్చిన కరెంటు చార్జీల బాదుడు ఆగలేదని సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బోరుగా వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన విద్యుత్ షాకులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విద్యుత్ ఒప్పందం వ్యతిరేకించిన టిడిపి నేడు అవే విధానాలను అమలు జరుపుతుందని విమర్శించారు. ఆదని లాంటి బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చటానికి సెకి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 18 వందల కోట్ల విద్యుత్ ఒప్పందంలో అవినీతి జరిగితే, టిడిపి ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని పిలుపునిచ్చిన నారా లోకేష్ ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమం ఫోన్ కోసం క్షమించరానిదన్నారు. ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టైం ఆఫ్ డే విధానాన్ని కూడా ఉపసంహరించుకోవాలని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్టే కరుణాకర్ రావు, సుబ్బారెడ్డి, డి కోదండరామయ్య పాల్గొన్నారు.

ఎండలు మండుతున్నాయి.. తాగునీటి సమస్యను తీర్చండి..

ప్రజాశక్తి - తాడికొండ

ప్రచార యాత్రలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల మీద వెంటనే ప్రభుత్వం స్పందించాలని సిపిఎం తాడికొండ మండలం శాఖ సభ్యులు డిమాండ్ చేశారు. తాడికొండ మండలంలోని లాం, తాతిరెడ్డి పాలెం గ్రామాల్లో దళిత, ముస్లిం మైనార్టీ ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్య, కౌలు రైతులకు గుర్తింపు కార్డుల, బ్యాంకు రుణాల అస్తవ్యవస్థంగా రోడ్ల తదితర సమస్యలు బృందానికి తెలిపారు. తమ గోడును ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని మహిళలు వాపోయారు. కార్యక్రమంలో తాడికొండ మండల శాఖ కార్యదర్శి చింతల భాస్కరరావు, జొన్నగడ్డ గ్రామ కార్యదర్శి ఇమ్మడి రామారావు, సభ్యులు ఇమ్మడి నాగేశ్వర్రావు, జొన్నల కోటిరెడ్డి, వెంగళ శెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



తాడికొండలో

నెలలు గడుస్తున్నా వేతనాల్విడం లేదు. .

ప్రజాశక్తి - దుగ్గిరాల


నెలలు గడుస్తున్నా ఉపాధి కూలి ఇవ్వడం లేదని, గతంలో ఇచ్చిన ఇంటి స్థలంలో పెరిగిన కుటుంబాలతో నివాసం కష్టంగాఉందని, మంచినీటి ట్యాంకు కట్టారుకానీ నీటి సమస్య పరిష్కరించలేదని తుమ్మపూడి గ్రామస్తులు సిపిఎం నాయకుల ముందు వాపోయారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా తుమ్మపూడి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, ఎం నరసింహారావు, బి మల్లిఖార్జునరావు, ఎం మధుసూధనరావు , ఎం గోపి, వెంకటేశ్వరరావు తదితర బృంద సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి పలు సమస్యలు తెలిపారని నాయకులు బాలరాజు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకి నెలకి రూ.1500 ఇస్తామని చెప్పారు అమలు చేయలేదని బాలరాజు విమర్శించారు. పై సమస్యలు అధికారులు పరిష్కారం చేయాలని కోరారు.



దుగ్గిరాలలో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

పంట రుణమివ్వకుంటే సాగు చేసేదెలా..

ప్రజాశక్తి - దుగ్గిరాల : భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చేలా రూపొందించిన కౌలు చట్టాన్ని వెంటనే ఆమోదించాలని దుగ్గిరాల, పెనుమూలి, మోరంపూడి పెరకలపూడి, పెద్దపాలెం, పెద్ద కొండూరు, గొడవారు సచివాలయాల అధికారులకు వినతి పత్రం రైతు, కౌలురైతు సంఘం నాయకులు అందజేశారు. విన తులను ముఖ్యమంత్రికి పంపిచాలని అధికారులను వారు కోరారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నవ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఆదుకోవాలన్నారు. రుణాలివ్వకుంటే కౌలు రైతులు సాగు చేసే పరిస్థితి లేదని, ప్రైవేటు రుణాలతో వారి మరణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు అమ్మిరెడ్డి, దాసరి విజయలక్ష్మి , చంద్రశేఖర్ కుప్పవరం బుల్లయ్య కొలకలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌బాబు

కౌలు రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరులో సిపిఎం ప్రజా చైతన్య ప్రచార యాత్ర గురువారం జరిగింది. ఈ సందర్భంగా కౌలుదారుల సమావేశం జరిగింది. నాయకులు దుర్గం వీర ఆంజనేయులు అధ్యక్షతన సమావేశంలో అజయ్‌కుమార్ మట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కౌలు రైతుల సమస్యలు తీరడం లేదని అన్నారు. భూ యజమాని సంతకము అనే షరతు కౌలు రైతులకు కార్డు రావడానికి ఆటంకంగా ఉందన్నారు. పాక్షికంగా కొన్ని వచ్చిన వారికి కూడా పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు వెనకంజలో ఉన్నారని తెలిపారు. కార్డు లేకపోవడం వలన ఈ క్రాప్ నమోదు కాలేదన్నారు. పంటలకు తగిన ధర లేక అయిన కాడికి ఇళ్లవద్దే అమ్ముకుంటున్నారని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ భూము లను సాగు చేస్తున్న కౌలుదారు రైతులకు గుర్తింపు కార్డు లేక పోవడంతో వారికి అందవలసినటువంటి పంట రుణాలు అందటం లేదని తెలిపారు. దేవాలయ భూములు సాగు చేసే రైతులకు స్మాల్ ఫార్మర్ సర్టిఫికెట్ ఇవ్వాలని, గ్రామాల్లో మురుగు నీరు సమస్య తీవ్రంగా ఉన్నది, కొత్తగా రేషన్ కార్డులు అనేక మంది కి కావలసి ఉన్నదని అన్నారు. ఈ సమస్యలపై సచివాలయ అధికారులకు పలు రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ, శాఖ కార్యదర్శి ఎస్ఎం భాష, ఎన్ చిలకయ్య, డి వెంకటేశ్వర్లు ,వి లక్ష్మీనారాయణ ఇమామ్ షరీఫ్ పాల్గొన్నారు.



రోగనిరోధక శక్తి తగ్గటంతో క్షయ

కెఎల్ వర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఇంటింటి అవగాహన

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

పోషకాహార లోపంతో వ్యక్తిలో రోగనిరోధక శక్తి క్షీణించటం, ఎయిడ్స్, మధుమేహం, ధూమపానం, మద్యపానం, క్యాన్సర్ బాధితులకు క్షయ వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కెఎల్ యూనివర్శిటీ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి తెలిపారు. గురువారం ఏంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో కెఎల్ యు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా సీఎస్ఈ హానర్స్, ఫార్మశీ కళాశాల వాలంటీర్లు క్షయ వ్యాధి ఎలా వ్యాపిస్తుందని, చికిత్సా విధానం, నివారణా మార్గాలు అనే అంశాలపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి ఉన్నా, రోగితో ఎక్కువ సమయం గడిపినా, వ్యాధిగ్రస్తుడు దగ్గడం, తుమ్మడం, మాట్లాడటం వలన తుంపర్ల ద్వారా సూక్ష్మకణాలు గాలిలోకి చేరి శ్వాస ద్వారా పక్కవారి ఊపిరి తిత్తుల్లోకి వెళ్లి క్షయ వ్యాధిగా మారుతుందని, డాట్స్ చికిత్సా విధానంతో మందులు సరిగా తీసుకుంటే 6 నెలల్లో వ్యాధిని తగ్గించవచ్చునని ఫార్మశీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుప్రియ అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, వ్యాయామం, యోగా, ధ్యానం, మాస్క్ ధరించటం వంటి తగిన జాగ్రత్తల ద్వారా క్షయ వ్యాధిని నివారించవచ్చునని విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, తదితరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - నకరికల్లు



ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కుంకలగుంట ఆంజనేయస్వామి గుడివద్ద గురువారం జరిగింది. ఎస్ఐ సురేష్ వివరాల ప్రకారం.. రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెందిన మక్కెన వీరయ్య (60) కుంకలగుంట వెళుతుండగా ఆంజనేయస్వామి గుడి దాటిన తర్వాత ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన దిమ్మెకు ఢీకొట్టడంతో తల, ముఖంపై తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కొంతకాలంగా నరసరావుపేటలోని సిద్ధార్థ స్కూల్ నందు వాచ్ మెన్‌గా పనిచేస్తున్నాడు. భార్య అచ్చాయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



వ్యర్థాల దహనం పొగతో రోగాల భయం

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని లింగాపురంలో పంచాయతీ సిబ్బంది సేకరించిన వ్యర్థాలను గ్రామానికి వెలుపల రహదారి వెంట దహనం చేస్తున్నారు. దీనినుండి వచ్చేపొగ వల్ల సమీపంలోని నివాసులతోపాటు అటుగా రాకపోకలు సాగించే వాహనదార్లు ఇబ్బంది పడుతున్నారు. రోగాలు వస్తాయోమోనని భయపడుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయం ఆలోచించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.



21వ వార్డులో బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక 21వార్డులో బోరు పనిచేయడం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ వేణుబాబులు గురువారం మరమ్మతులు చేయించారు. సమస్య పరిష్కారం పట్ల కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

వినుకొండ యువతికి బంగారు పతకం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎంవి అప్పారావు, శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె దేవిప్రన్న యోగాలో బంగారు పతకం సాధించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్య పీఠంలో 2023-24 విద్యా సంవత్సరంలో ఎంఎస్సి యోగా థెరపీలో పతకాన్ని తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన స్నాతకోత్సవంలో వీసీ జి.కృష్ణమూర్తి నుండి పతకాన్ని అందుకున్నారు.



డ్రగ్స్ వద్దని ఆటోలకు స్టిక్కర్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వల్ల అనర్థాలు, దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా పోలీసులు గురువారం సాయంత్రం స్థానిక కళామందిర్ సెంటర్ లో ఆటో యూనియన్ నాయకులు, సభ్యులతో సమావేశమయ్యారు. ఆటోల మీద 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే స్టికర్లను అంటించారు. పట్టణ సిఐ పి.రమేష్ ఎస్ఐలు చెన్నకేశవులు, రహంతుల్లా, శివరామకృష్ణ, ట్రాఫిక్ ఎఎస్ఐ ప్రసాద్, ఆటో వర్కర్లు పాల్గొన్నారు.



గుడిసెలను కూల్చిన టిడిపి నాయకుణ్ణి అరెస్టు చేయాలి



ప్రజాశక్తి - నకరికల్లు

బాలాజీ నగర్ తండాలో నిరుపేద సుగాలీల ఇళ్లను కూల్చిన టిడిపి నాయకుడు కాట్రావత్ సాంబయ్య నాయక్‌ను వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి మాట్లాడుతూ తండాలో 1989లో 40 కుటుంబాలకు 3 సెంట్ల చొప్పున ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసిందని, అందులో ఎస్టీలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని చెప్పారు. అయితే ఆ భూమిని ఆక్రమించుకోవడానికి టిడిపి నాయకుడు కాట్రావత్ సాంబయ్య నాయక్ గతంలో గుడిసెలను తగలబెట్టించాడని విమర్శించారు. స్థలాల విషయంలో పేదలు హైకోర్టును ఆశ్రయించగా వారందరికీ పట్టాలు అందజేయాలని జిల్లా కలెక్టర్‌ను కోర్టు ఆదేశించిందని, సుగాలీలు మరలా గుడిసెలు వేసుకున్నారని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాంబయ్య నాయక్ బుల్డోజర్‌తో గుడిసెలను కూల్చి వేసి నానా దుర్భాషలాడాడని, దీనిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుని 40 కుటుంబాల వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ పుల్లారావుకు వినతిపత్రం ఇవ్వగా బాధితులకు న్యాయం చేస్తామని, నిందితులపై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీనిచ్చారు. కార్యక్రమంలో పిడిఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, నాయకులు వై.వెంకటేశ్వరరావు, బాధితులు కృష్ణ నాయక్, రాము నాయక్, కేతావత్ అంజి నాయక్ పాల్గొన్నారు.



ఉద్యోగ అవకాశాలపై 'కృష్ణవేణి' విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హైదరాబాదుకు చెందిన ఎక్సిటా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. లింక్డ్ ఇన్, రెజ్యూమ్ హైరింగ్ ట్రెండ్స్ గురించి వివరించారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలకు కావాల్సిన కంప్యూటర్ మెలకువలు, ఉద్యోగానికి కావలసిన భాష నైపుణ్యతను విద్యార్థులు అభివృద్ధి చేసుకున్నట్లయితే ఉద్యోగాలను సాధించవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాఫ్ట్వేర్ రంగంలో సొంత ఆలోచన విధానాలు, నైపుణ్య మెలకువలు అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.యోగేశ్వరరావు, ఎక్సిటా కంపెనీ బృందం సహ వ్యవస్థాపకులు ఎం.నాగహరి, సీనియర్ మేనేజర్ సిహెచ్.పద్మి, సీనియర్ అకడమిక్ కౌన్సిలర్లు కె.గీతిక, షేక్ నాజియ పాల్గొన్నారు.

నటనా చమత్కారాలతో నవ్వించిన పల్నాడు ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వినుకొండ

మూడు రోజుల పాటు జరిగిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల చివరి రోజు స్కిట్‌తో ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి అందర్నీ కడుపుబ్బా నవ్వించారు. రాజకీయ నాయకులు ఎదుర్కొనే చిత్రమైన పరిస్థితులను కళ్లకు కట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఇదీసంగతి అంటూ హాస్య నాటకం ప్రదర్శించగా... తమ కుమారుడికి సీట్ కావాలని... సబ్జెక్ట్ లు పాస్ కాకపోయినా తమ పిల్లల్ని నారాయణ, భాష్యం, విజ్ఞాన్, ఎన్నారై కళాశాలల్లో సీటు ఇప్పించాలంటూ కోరే అమాయకుని పాత్రలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆ నవ్వులు మరింత పెంచారు. పాస్ కాకపోతే ఏమిటి కనీసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో సీటు ఇప్పించలేని ఎమ్మెల్యే ఎందుకంటూ హాస్యం పండించారు. అలాంటి పరిస్థితుల్లో ఏ ఎమ్మెల్యే అయినా సీటు ఇప్పించలేడంటూ కార్యకర్త కోరిక తీర్చలేక.. సమాధాన పరచలేక సహనం పాటించే పాత్రలో జీవీ ఆంజనేయులు జీవించారు. అనంతరం పది పాస్ కాని విద్యార్థికి హెడ్‌మాస్టర్ లేదా ఎస్పీ ఉద్యోగం కావాలంటూ ఎమ్మెల్యే అరవింద్ బాబు, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్‌తో సినిమా డైరెక్షన్ ఇప్పించాలంటూ కార్యకర్త పాత్ర పోషించిన కూన రవి నవ్వులు పూయించారు.



కార్పొరేషన్ల రుణాల కోసం రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్ర ప్రభుత్వం, వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రాయితీ రుణాలను వినుకొండ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో సూచించారు. బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్‌ల ద్వారా పెద్దమొత్తంలో తిరిగి రుణాలిస్తున్నాయని, పెట్టే యూనిట్‌ను బట్టి రూ.2 లక్షలు, రూ.3 లక్షలు, రూ.5 లక్షల విభాగాల్లో రుణాలు అందించడంతోపాటు రాయితీ కూడా లభిస్తుందని తెలిపారు. గొర్రెలు, మేకల యూనిట్లు, మినీ డెయిరీలు, బుట్టల అల్లకం, కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాలు ఇలా బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలకు సంబంధించి యూనిట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బీఫార్మసీ అర్హతలు ఉన్నవారికి శిక్షణ ఇచ్చి గ్రామాల్లోనే జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేలా యూనిట్లు అందిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఈ గ్రూపులకు రుణాలతోపాటు కుట్టు మిషన్ శిక్షణ, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన వారికి వివిధ స్వయం ఉపాధి పథకాలకు యూనిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్న పేర్కొన్నారు. అన్ని మండలాలు, పట్టణాల్లోని సచివాలయాల్లో వాటికి సంబంధించి దరఖాస్తులు తీసుకుంటున్నారని, ఈనెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసేవారు కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు ఆధార్, తెల్లరేషన్ కార్డుతో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని, 18-50 ఏళ్ల వారు అర్హులని పేర్కొన్నారు.

పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి : ఎంపిపి



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపిపి గడ్డం బాలనాగమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు మాట్లాడుతూ పేదరికం నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం పి4 సర్వే చేపట్టిందని, ఈ సర్వేను మండలంలో సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన ఎస్.సి, ఎస్ టి, బిసి, ఇబిసి, ఇబ్ల్యుఎస్‌లకు ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. గృహ నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణానికి ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, ఆదివాసీలకు రూ.లక్ష ఇస్తామన్నారు. సమావేశంలో ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు, ఇన్‌ఛార్జ్ ఇఓపిఆర్డీ సతీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.శివలలిత, పంచాయతీ రాజ్ ఎఇ కె.హరనాథ్, హౌసింగ్ ఎఇ సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో పారిశుధ్య పనులు





ప్రజాశక్తి - మంగళగిరి, తాడేపల్లి

స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమంలో భాగంగా గురువారం మంగళగిరి పట్టణం 5,6 వార్డులోని ఇందిరానగర్, మూడు పంపుల సెంటర్, స్కూలు రోడ్డు, అధికారులు, కూటమి నాయకులు గురువారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వార్డులలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డుపక్కన వేసిన చెత్తను, డంపింగ్‌లను తొలగించి శుభ్రం చేశారు. స్వచ్ఛ మంగళగిరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ కమిషనర్ యస్. అలీం బాషా మాట్లాడుతూ ప్రజలు అందరూ కూడా మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎంటీఎం సీ పరిధిలోని తాడేపల్లి పట్టణంలోని మూడో వార్డులో స్వచ్ఛ తాడేపల్లి కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. రోడ్లను శుభ్రం చేశారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయరాదని సూచించారు. కరపత్రా లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె శకుంతల, డిప్యూటి కమిషనర్ శ్రీకాంత్, సెక్రటరీ యం దివ్యకుమారి, అసిస్టెంట్ ఇంజనీరు కుమారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సుస్మిత, శానిటరి ఇన్స్పెక్టర్ ఆర్ ఇందు, ప్రత్యేక పర్యావరణ కార్యదర్శి ఉదయ్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ- గుంటూరు నాలుగు లైన్ల రహదారి విస్తరణకు

భూ సేకరణ పనులను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - మేడికొండూరు



మ్యాపును పరిశీలిస్తున్న గుంటూరు జెసి

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు వినుకొండ- గుంటూరు నాలుగు లైన్ల జాతీయ రహదారి హైవే నెంబర్ 544డి విస్తరణలో భాగంగా మేడికొండూరు మండలంలో గురువారము భూసేకరణ పనులు జరుగు తున్నాయి. అందులో భాగంగా మండలంలోని డోకిపర్రు, మంగళగిరి పాడు, మేడికొండూరు ప్రాంతాలకు చెందిన చెందిన భూ సేకరణ చేపట్టిన పొలాల సర్వే నెంబర్లను గురువారం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ,భూ సేకరణ అధికారి కే భార్గవ తేజ పరిశీలించారు. ఆయా గ్రామములలో భూసేకరణ ద్వారా పొలాలు కోల్పోతున్న రైతులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మేడికొండూరు తాసిల్దార్ ఎం హరిబాబు, మండల సర్వేయర్ కే సాంబశివరావు, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు రైతులు పాల్గొన్నారు.

రేపు ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల హాస్పిటల్ సాధన కమిటీ విస్తృత సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 22వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఎస్ ఎల్ ఎం చైతన్య హైస్కూల్ ఆవరణలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి కమిటీ, మంగళగిరి వంద పడకల హాస్పిటల్ సాధన కమిటీ విస్తత సమావేశం జరుగుతుందని ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు డాక్టర్ కెవిఎస్ సాయి పసాద్ తెలిపారు. సభ్యులు సకాలంలో అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.



ఎన్నికైన అంగన్వాడీలతో సిఐటియు నాయకులు కె బి ప్రసాద్

అంగన్వాడీల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తెనాలి ప్రాజెక్టు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ తెనాలి ప్రాజెక్టు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెనాలి అధ్యక్షులుగా పి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా టి ఎలిజిబెత్, వైస్ ప్రెసిడెంట్‌లుగా టి రంగపుష్ప, ఎం ఆదిలక్ష్మి, కార్యదర్శులుగా పి పావని, ఎల్ నిర్మల జ్యోతి, ఎ సునీత, కోశాధికారి గా షేక్ రజియాబేగం, కార్యవర్గ సభ్యులు గా ఎ వెంకటలక్ష్మి, కె రాధిక, పి భాగ్యలక్ష్మి, షేక్ జరీనా, జి లావణ్య, వైఎంఎన్ రాజకుమారి, ఎం కళాధరి ఎంపికయినట్లు బాబు ప్రసాద్ తెలిపారు. జనరల్ బాడీని ఉద్దేశించి బాబు ప్రసాద్ మాట్లాడుతూ సమరశీల పోరాటాలకు సిఐటియు పెట్టింది పేరని, ఎందరో నాయకులు పోరాటాలు త్యాగాలు చేయడం ద్వారా కార్మికుల హక్కులు సాధించారని అన్నారు. లాఠీలు, జైళు వారి పోరాటాలను ఆపలేకపోయాయని చెప్పారు. అటువంటి కార్మిక నాయకుల అడుగుజాడలలో నడవాలని, వాళ్ళని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు. సమావేశంలో అంగన్వాడి జిల్లా ప్రెసిడెంట్ ఎవిఎన్ కుమారి, సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న డిఆర్ఒ

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ప్రారంభించారు. ఈశిబిరంలో పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మ్యాక్స్ విజన్ హాస్పిటల్స్ నుండి డాక్టర్ శ్రావణిలక్ష్మి కోట, కాస్వీ డెంట్ హాస్పిటల్ నుండి డాక్టర్ జి.విజయచంద్ర, కొనాక్ డయాగ్నోస్టిక్ నుండి కె.రామాంజనేయులు, తేజ పల్మనాలజి క్లినిక్ నుండి డాక్టర్ తేజ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ పెన్షనర్ల సంక్షేమం కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్.వెంకటేశ్వర్లు కార్యదర్శి లూర్దురెడ్డి, రాష్ట్ర కోశాధికారి నాగరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ కార్డులకు ఈకేవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - తెనాలి

రేషన్ కార్డుదారులు కచ్చితంగా ఈ కేవైసీ చేయించుకోవాలని సబ్ కలెక్టర్ సంజన సింహ గురువారం తెలిపారు. జిల్లాలో 16,57,69 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 15,06,347 కార్డులకు మాత్రమే ఈ కేవైసీ పూర్తయినట్లు చెప్పారు. ఇంకా 1,51,267 రేషన్ కార్డులకు ఈ కెవైసి పెండింగ్లో ఉందన్నారు. వారు విధిగా ఈ కేవైసీ పూర్తి చేయించుకుంటేనే తదుపరి రేషన్ పొందే అవకాశం ఉందన్నారు. వివరాలు రేషన్ డీలర్ వద్ద లభ్యమవు తాయని, డీలర్ వద్దనున్న ఈపాస్ మిషన్ లో కానీ, వీఆర్వో ద్వారా గాని ఈ కేవైసీ చేయించుకో వాలన్నారు. ఈ కేవైసీ నిమిత్తం రేషన్ షాపులు తెలిచి ఉంచాల్సిందిగా డీలర్స్‌ను ఆదేశించామని, అదే విధంగా వీఆర్వోలకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

తక్కువ శ్రమ- అధిక ఆదాయం

ప్రజాశక్తి- తాడేపల్లి

గ్రామ ఉద్యోగ వికాస్ యోజన ద్వారా తక్కువ శ్రమతో అధిక ఆదాయం పొందవచ్చు అని ఖాదీ గ్రామీణ పరిశ్రమల రాష్ట్ర సంచాలకు లు డాక్టర్ ఎస్ గ్రీస్ చెప్పారు. వ్యవసాయ ఆధారిత ఆహార పరిశ్రమలు (ఆగ్రో బెస్ట్ ఫుడ్ ఇండస్ట్రీస్) అవగాహన సదస్సు నులకపేట చైతన్య తపోవనంలో గురువారం జరిగింది. మెరుగైన టూల్స్ ఎక్విప్మెంట్ ద్వారా బహుళ ప్రయోజనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ వివిధ విభాగాల అధికారులు రమేష్, ఆనంద కుమార్, ఆర్ ఎల్ మూర్తి, టి వి రావు, విజయరాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కోర్టు తీర్పులు అమలు జరపడం లేదు

107వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి



ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యపై ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యంవల్లే న్యాయస్థానాలు తీర్పును కూడా అమలు జరగడం లేదని యూనియన్ నాయకులు చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 107 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కే మోహన్ రావు, హగ్గయ్య, ఇజ్రాయిల్, సాంబయ్య, హిమంబి కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్లే సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పులను సైతం యాజమాన్యం ధిక్కరిస్తున్నారు అంటే వెనక పాలకుల అండలేనిదే సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో అంకయ్య, ఆశీర్వాదం, సుబ్బారావు, రమాదేవి, శివ మ్మ, లక్ష్మీ, రమణ, రహీం తుల్లా, యెహోషువ, సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన

రౌడీషీటర్‌కు 30 రోజులు రిమాండ్

ప్రజాశక్తి తెనాలి



మండల మ్యాజిస్ట్రేట్ ముందు హాజరైన రౌడీషీటర్

నిబంధనలు ఉల్లంఘించిన రౌడీషీటర్ కు తహశీల్దార్ 30 రోజులు రిమాండ్ విధించారు. పట్టణ వన్ టౌన్ సిఐ మల్లికార్జునరావు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన రౌడీ షీటర్ అన్నం రమేష్ గతంలో ఓ కేసులో ముద్దాయి. గతేడాది ఆగస్టు నెలలో ఏడాది పాటు క్రమ శిక్షణ కలిగి ఉంటానని అంగీకరిస్తూ బైండోవర్ అయ్యాడు. అయితే దానిని ఉల్లంఘిస్తూ ఈనెల 18న ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచాడు. దానిపై కేసు నమోదు చేసిన పోలీసులు, గతంలో అతని బైండోవర్ విషయాన్ని, దాన్ని ఉల్లంఘించిన విధానాన్ని తహశీల్దార్ కు వివరించారు. ఫలితంగా నిందితుడు రమేష్ కు 30 రోజులు రిమాండ్ విధించి, రేపల్లె సబ్ జైలుకు తరలించాల్సిందిగా తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ ఆదేశించినట్లు సిఐ తెలిపారు.


లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-గుంటూరు



పాలాభిషేకం చేస్తున్న మీసేవ ఆపరేటర్లు

మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తెస్తామని మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ వద్ద మీసేవ ఆపరేటర్లు గురువారం లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తవ్వా వెంకటనర్సు మాట్లాడుతూ గత ప్రభుత్వం మీసేవాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. మీసేవకు పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మంత్రి లోకేష్ ప్రకటించటం హర్షణీయం అన్నారు. సచివాలయాలతో సమానంగా మీసేవ కేంద్రాల్లోనూ అన్ని సేవలూ అందేలా చూస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌కు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అవ్వారి శ్రీనివాస్, వేలూరి గణపతిరావు, అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలోని ప్రజలు కష్టకాలంలో ఉంటే తక్షణమే స్పందించి మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు పలువురికి అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన ఆకులూరి ప్రసన్నకుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందారు. అతడి ఆర్థిక ఇబ్బందులను ఆ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ముఖ్యమంత్రి రూ. 8,41,988 లను సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. 15వ వార్డుకు చెందిన మంచాల శ్యాంసుందర్‌కు రూ. 50,891 వేలు, 12వ వార్డుకు చెందిన మహమ్మద్ సాదిక్‌కు రూ. 20,541 వేలు, 9వ వార్డుకు చెందిన గంజి లీలాకు రూ. 1,00,290 విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, తాడిబోయిన వెంకటేశ్వర్లు, వంగర సదా శివరావు, నందం బాబురావు, పందిరి వెంకన్నబాబు, జొన్నాదుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎఎన్ఎంల ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి



ఏపిఐఐసీ భవనం వద్ద ధర్నా చేస్తున్న ఏ ఎన్ ఎం లు

రాష్ట్రంలో పనిచేస్తున్న సచివాలయ ఏఎన్ఎం లను మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ పరిధిలోకి చేర్చి, వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ వెంకటసుబ్బయ్య, ఆంధ్రప్రదేశ్ సచివాలయ హెల్త్ సెక్రటరీ ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరి ఆటోనగర్‌లో గల విశాలాంధ్ర ముద్రణ కార్యాలయం వద్ద నుంచి ఏపీఐఐసీసీ కార్యాలయం ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి వీర పాండియన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చినట్లు వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న సచివాలయ ఏఎన్ఎం లు తమ విధులను ఎంతో నిబద్దతో నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఎన్ఎంలకు ఆన్లైన్ అప్లికేషన్లు అదనపు పని ఒత్తిడి ని తగ్గించి అదనపు పనిభారం లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం ల న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి ఏఐటీయూసీ మద్దతు తెలుపుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బివివి కొండలరావు, ఎం రమేష్ ఏఎన్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వాల్వ్ ఆపరేటర్ల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసంతరాయపురం రిజర్వాయర్‌లోని ఇద్దరు ఔట్‌సోర్సింగ్ వాల్వ్ ఆపరేటర్లను నగర కమిషనర్ విధుల నుండి తొలగించారు. శ్యామ్ ప్రసాద్, నారాయణలు తమకు కేటాయించిన త్రాగునీటి సరఫరా వాల్వ్ ఆపరేటింగ్ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు తమ దష్టికి తెచ్చారన్నారు. సదరు అంశంపై డిఈఈతో ప్రాథమిక విచారణ చేయించగా ఇద్దరు నిర్లక్ష్యంగా ఉంటున్నారని నిర్ధారణ అయ్యిందని, దీంతో వారిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

గుంటూరు, మంగళగిరిలో రేపు ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ, మంగళగిరి నియోజకవర్గాల్లో ఈనెల 22న ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున పరిసర ప్రాంత యువతీయువకులు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి వరకు చదువుకున్నటు వంటి 18-35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి బయోడేటాగానీ, రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

రేపు టెర్రస్ కిచెన్ గార్డెన్ నిర్వాహకుల సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

పర్యావరణహిత, కాలుష్య రహిత నగరంగా గుంటూరు నగరాన్ని తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందులో భాగంగా టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వహకులు, ప్రకృతి ప్రేమికులతో 22న శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున నిర్వాహకులు సమావేశానికి హాజరై సూచనలు సలహాలు అందించాలని కోరారు. ఇంటి వ్యర్థాలతోనే రసాయనాలు లేని ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించుకునే టెర్రస్, కిచెన్ గార్డెన్స్ నిర్వహకులను జిఎంసి ప్రోత్సహిస్తుందని చెప్పారు. అలాగే ఏప్రిల్ 1 నుండి గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధం అమలు చేయనున్నామని, అందులో భాగంగా వివిధ వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులకు అవగాహన సదస్సుని ఈ నెల 25న జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అవగాహన సదస్సుకి చాంబర్ ఆఫ్ కామర్స్, హోల్ సేల్, రిటైల్ వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని కమిషనర్ కోరారు.

సోషల్ మీడియాలో వ్యంగంగా మాట్లాడిన

వైసిపి నాయకుడిపై కేసు

ప్రజాశక్తి-ఈపూరు

సోషల్ మీడియాలో వ్యంగ్యంగా మాట్లాడిన కొండవర్జు నాగేశ్వరరావు తనను బెదిరించాడని అగ్నిగుండాల గ్రామానికి చెందిన తిరుమలశెట్టి బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వైసిపి నాయకులు కొండవర్జు నాగేశ్వరరావు కూటమి ప్రభుత్వంపై వ్యంగ్యంగా మాట్లాడిన వీడియో బుధవారం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఆ వీడియో చూసిన టిడిపి నాయకులు తిరుమలశెట్టి బాలయ్య నాగేశ్వరావు పై కేసు పెట్టాలని పోలీస్ స్టేషన్‌కు వెళుతుండగా, మార్గంలో ద్విచక్ర వాహనంపై వెళు తున్న కొండవర్జు నాగేశ్వరరావు కొచ్చర్ల సమీపంలో బాలయ్యను అడ్డగించి నాపై కేసు పెడతానంటవా నీ అంత చూస్తానని బెదిరించాడు. బాలయ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కొండవర్జు నాగేశ్వరరావును అదుపులోకి తీసుకొని 41 ఎ నోటీసు ఇచ్చి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

రేషన్ కార్డుల్లోని సభ్యులందరూ ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని బియ్యం కార్డులలోని సభ్యులు అందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి పి.కోమలి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాలోని 18 మండలాల్లో 5, 89,531 బియ్యం కార్డులున్నాయని, అన్ని కార్డులలో 16,57,609 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వారిలో 15,06,347 మంది సభ్యులు మాత్రమే ఇకెవైసి చేయించుకున్నారని, ఇంకా మిగిలిన 1,51,262 మంది కూడా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఇకెవైసి చేయించుకోవాల్సిన వారి వివరాలు సంబంధిత రేషన్ కార్డు దుకాణం డీలర్ వద్ద ఉంటాయని, డీలర్ వద్ద ఉన్న ఇపోస్ మిషన్‌లోగానీ, సంబంధిత విఆర్‌ఓ వద్దగానీ సంప్రదించి ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా పొందాలంటే రేషన్ కార్డులోని సభ్యులు అందరూ ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం రేషన్ పంపిణీ పూర్తి అయ్యిందని, ఈ ప్రక్రియ కోసం అన్ని రేషన్ దుకాణాలు తెరిచి ఉంచాలని ఆదేశించామన్నారు.

తాడేపల్లిలో జార్ఖండ్ వాసి ఆత్మహత్య

ప్రజాశక్తి- తాడేపల్లి



ఆత్మహత్య చేసుకున్న సులేమాన్

జార్ఖండ్‌కు చెందిన సులేమాన్ పర్తి (35) గురువారం ఉదయం కృష్ణ కెనాల్ జంక్షన్ సమీపంలోని అంజిరెడ్డి కాలనీకి వెళ్ళే దారిలో పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తాడేపలి ఎస్ఐ ఎస్ కే ఖాజావలి తెలిపారు. మృతుడి జేబులో హౌరా సికింద్రాబాద్ రైల్వే టికెట్ ఉంది. ఝార్కండ్‌లోని డుమ్మిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతను అడ్రస్ కోసం అక్కడ పోలీసులు సంప్రదించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇప్పటివరకు అడ్రస్ ట్రేస్ కాలేదని చెప్పారు. మృతదేహాన్ని మంగళగిరి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

విద్యుత్ శాఖ ఉద్యోగినులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు



చెస్ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలకు సంబంధించిన ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ విజయవాడ ఇంటర సర్కిల్ ఉమెన్స్ గేమ్స్, సాంస్కృతిక పోటీలు గురువారం గుంటూరులో జరిగాయి. సిపిడిసిఎల్ డైరెక్టర్ కె.ఎల్.మూర్తి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఒత్తిడిని తగ్గించుకోవటానికి ఈ క్రీడలు దోహదపడ తాయని చెప్పారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో చెస్, బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్యారమ్స్ డబుల్స్, టెన్నికాయిట్ విభాగాల్లో పోటీలు జరిగాయి. పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో సాంస్కృతిక పోటీలు జరిగాయి. జిల్లా పర్యవేక్షక ఇంజినీరు కెవిఎల్ఎన్ మూర్తి, బాపట్ల పర్యవేక్షక ఇంజినీరు జి.ఆంజనేయులు, డిఈలు టి.శ్రీనివాసబాబు, వై.ఏడుకొండలు, సంజీవరావు, విద్యుత్ శాఖ మంత్రి ఓఎస్‌డి ఎ.వి.సాంబశివరావు, డిఈఈ రాజేష్ కన్నా, సిఐ వెంకన్నచౌదరి , స్పోర్ట్స్ ఆఫీసర్ వడివేలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్ నిరులోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు



నిరులోత్సవ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక, తదితరులు , విద్యార్థులు

గుంటూరు రూరల్ మండలం, పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నేటి నుంచి రెండు రోజుల పాటు జాతీయస్థాయి నిరులోత్సవ్-2కె 25 నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. గురువారం నిరులోత్సవ్ పోస్టర్‌ను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య చైర్మన్ ప్రొఫెసర్ కే.మధుమూర్తి, ఐబీఎం ఇండియా ప్రైవేటు లిమిటెడ్ టెక్నికల్ టీమ్‌లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నరేడ్ల లావణ్య హాజరవుతారని తెలిపారు. శనివారం ముగింపు కార్యక్రమానికి గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట్ తిపాఠి, యాంకర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు హాజరవుతారన్నారు. ఈ ఫెస్ట్‌కు సుమారు 200 కళాశాలల నుంచి 15 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కతిక, క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఎంబీఏ విద్యార్థులతోపాటు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయ నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పాల్గొన్నారు.

కొనసాగుతున్న చలపతి మహోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు



పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేస్తున్న పీపుల్స్ సొల్యూషన్స్ మేనేజర్

చలపతి మహోత్సవ్‌లో భాగంగా రెండో రోజు లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో వివిధ సాంకేతిక అంశాల్లో పోటీలు నిర్వహించారు. పీపుల్ సొల్యూషన్స్ కాన్సంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ మేనేజర్ డి.సందీప్ హాజరై మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం అలవడుతుందని అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతోపాటు పోటీ ప్రపంచానికి అనుగుణంగా మెళకువలు నేర్చుకోవాలన్నారు. చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ చలపతి విద్యా సంస్థల ప్రస్థానాన్ని తెలియజేశారు. చలపతి విద్యా సంస్థల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలవైపు దృష్టి సారించాలన్నారు. కృత్రిమ మేధ, ఆటోమేషన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికతలో పురోగతి సాధించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ మహోత్సవ్‌లో నిర్వహిస్తున్న పోటీలు గురించి వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ, ట్రైనింగ్ డీన్ చందు రవిశంకర్, డైరెక్టర్ డి.వినయ్‌కుమార్, చలపతి మహోత్సవ్ కన్వీనర్ డాక్టర్ యు.నాగ గోపిరాజు, డాక్టర్ తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్లకు మెష్‌లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు



గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అంతర్గత డ్రైన్ల నుండి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు మేజర్ డ్రైన్లలోకి రాకుండా మెష్‌లు ఏర్పాటు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ సంగడిగుంట, ఎల్ఆర్ కాలనీ, ఆనందపేట, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివద్ధి, పారిశుధ్య పనులు పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పలు డ్రైన్లలో వ్యర్థాలు అడ్డుపడడం వలన మురుగు పారుదలకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసే స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్, రేడియం బడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. తొలుత 9వ డివిజన్ మస్టర్ పాయింట్‌ని పరిశీలించి, కార్మికుల, కార్యదర్శుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రేషనలైజేషన్ మేరకు విధులకు హాజరు కాని కార్మికులకు హాజరు వేయకుండా వివరాలను తమకు పంపాలన్నారు. పర్యటనలో ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.అనంతరం నల్లచెరువు మెయిన్ రోడ్లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. గుంటూరు నగరంలోని ఏడు అన్న క్యాంటీన్ల వద్ద ఆహ్లాదకరమైన

నగరాభివృద్ధిపై డ్రోన్ ద్వారా పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు



నగరంలో డ్రోన్ల ద్వారా వివిధ అభివృద్ధి పనుల పర్యవేక్షణ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ ప్రధాన కార్యా లయంలో డ్రోన్ లను స్వయంగా ఆపరేట్ చేసి పలు ప్రాంతాలలోని పారిశుధ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయం నుండే నగరంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను, అనధికార కట్టడాలను, తాగు నీటి సరఫరా పైపు లైన్ల లీకులను, పార్కులు, డివైడర్లు, జంక్షన్లు, వీధి దీపాలు, నగర పాలక సంస్థ నిర్మిస్తున్న రోడ్లు, డ్రైన్లు, నగర పాలక సంస్థ వాహనాలను క్షేత్ర స్థాయిలో తనిఖీకి ఈ డ్రోన్ల విధానం ద్వారా సులభతరం అవుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను నగరపాలక సంస్థ కార్యాలయం నుండే పర్యవేక్షణ చేస్తామన్నారు. మొదట ఒక డ్రోన్‌ను నగర పాలక సంస్థ కొనుగోలు చేసిందని, త్వరలో ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగాలకు ప్రత్యేకంగా 3 డ్రోన్లను నగరపాలక సంస్థ తరుపున అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమంపై ప్రత్యేక నిఘా ఉంటుందని, సమస్యలను గుర్తించిన వెంటనే సత్వర పరిష్కారం కొరకు నేరుగా చర్యలు తీసుకొనుటకు ఎంతో దోహద పడుతుందన్నారు. డ్రోన్ వినియోగం అనుమతి కోసం పోలీసు శాఖకు లేఖ పంపామన్నారు.

జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటిఐ) డైరెక్టర్ జిబి కుమార్ అన్నారు. తెనాలి రూరల్ గ్రామం నందివెలుగు సచివాలయం-2లో గురువారం డ్వాక్ర సంఘాల గ్రామీణ మహిళలతో నిర్వహించిన జ్యూట్ ఉత్పత్తుల ఉచిత శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రూరల్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా నార సంచులు, గుడ్డ సంచులు తయారీలో డ్వాక్రా మహిళలకు ఉచితంగా శిక్షణనిస్తున్నట్లు కుమార్ తెలిపారు. ప్లాస్టిక్‌ని సంపూర్ణంగా నిషేధించి నార సంచులు, గుడ్డ సంచులు, జూట్ బ్యాగులను మాత్రమే వాడాలని సూచించారు. మహిళలకు శిక్షణ ఇవ్వటంతో పాటు వారి నైపుణ్యాలను వెలికి తీసే విధంగా కృషజ చేయాలని అధికారులకు తెలియజేసారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇలాంటి శిక్షణలు ద్వారా నూతన విధానాలను మహిళలు తమకు తామే నేర్చుకోవాలని తెలిపారు. మహిళలు ఎంచుకున్న రంగంలో జ్ఞానం సంపాదించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని డిఆర్డిఎ ఎసి ప్రమీల దేవి అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా శిక్షణ పొంది ఇతరులకు ఉపాధి చూపించే అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎపిఎం కె జయశ్రీ అన్నారు. జూట్ ఉత్పత్తుల ఉచిత శిక్షణా తరగతుల ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రాజశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.